## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

**విశాలాంధ్ర-బేస్తవారిపేట :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్సై మాధవరావు సూచించారు. స్థానిక ఆర్మెనగర్ జంక్షన్ లోని ఊర్వశి థియేటర్ సమీపంలో అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై శనివారం నో యాక్సిడెంట్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్షతోపాటు భారీ జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# విశాలాంధ్ర
# ప్రకాశం, బాపట్ల జిల్లాలు

## యశ్వంత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**విశాలాంధ్ర-బేస్తవారిపేట :** స్థానిక యశ్వంత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల డైరెక్టర్ కె.గౌరీకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ముందుగా ప్రిన్సిపాల్ బిందు ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న బిందు

## సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి

### మండిపడ్డ సీపీఐ నాయకులు

మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి జీపీ రామారావు

**విశాలాంధ్ర-కనిగిరి :** కనిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డు ఆపు లేకుండా పోయిందని సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు అధికారులను ప్రశ్నించారు. శనివారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రూ.100, రూ.50 దస్తావేజులు, స్టాంపులు అందుబాటులో ఉండటం లేదని అధికారులను ప్రశ్నించారు. అధికారులు కమిషన్లకు అలవాటు పడి స్టాంపు వెల్డర్ల వద్ద దస్తావేజులు స్టాంపులు నిల్వ చేస్తున్నారని ఆరోపించారు. దీంతో వినియోదారులు అధిక నగదు చెల్లించలేక ఇక్కట్లు పడుతున్నారని విమర్శించారు. అధికారులు లంచాలకు అలవాటు పడి అక్రమ రిజిస్ట్రేషన్‌లతో పాటు స్టాంపులు దస్తావేజులు కూడా కమిషన్లకు స్టాంపు వెల్డర్ లతో కుమ్మక్కు అవుతున్నారని ఆరోపించారు.

## వైసీపీది అవినీతి, అసమర్ధ పాలన

**- పువ్వాడి, బొల్లా**

**విశాలాంధ్ర-పామూరు :** రాష్ట్రంలో అవినీతి అసమర్ధ పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బోల్ల మాల్యాద్రి చౌదరిలు అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని డివి పాలెంలో ఇది ఏమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం 271 బూతు పరిధిలో షేక్ హజరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ వైసిపి అవినీతి పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు.. కార్యక్రమంలో అడిసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, డోలా శేషాద్రి, పందిటి హరీష్, మాజీ ఎంపిటిసి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ బాషా ముబీనా మౌలాలి, టీవీకే సుబ్బారావు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలకు అంగవైకల్యం అడ్డు కాదు

### కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ :**

జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి అంగవైకల్యాన్ని అడ్డుగా భావించరాదని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. శనివారం స్థానిక ప్రకాశం భవనంలోని స్పందన హాలులో నిర్వహించిన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, వారి హక్కులు, సమానత్వం వంటి లక్ష్యాలతో 2016లో చట్టం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ దివ్యాంగులకు సహాయం చేయడం చాలా అవసరమని, దీని ద్వారా సమానత్వం ఏర్పడుతుందని ఆయన అన్నారు. వాలంటీర్ల ద్వారా సర్వే చేయిస్తున్నామని, ఈ సర్వే ద్వారా గ్రామాలలో ఎంత మంది దివ్యాంగులు ఉన్నారు, వారి విద్యార్హతలు, ఉద్యోగం చేస్తున్నారా, లేదా అనే అంశాలను సేకరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సర్వే వారికి ఉద్యోగం, ఉపాధి కల్పించడానికి ఉపయోగపడుతుందన్నారు. వీరికి స్పెషల్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇస్తామన్నారు. పింఛను, ప్రభుత్వ పథకాలు పొందడానికి అర్హత ఉండి. కూడా పొందలేని వారిని గుర్తించి లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. స్కూలుకు వెళ్లే వయస్సు ఉన్నా అంగవైకల్యం వలన బడిలో చేరకపోతే వారిని గుర్తించి భవిత కేంద్రాలలో చేర్పిస్తామన్నారు. భవిత కేంద్రాలకు కూడా వెళ్లలేని స్థితిలో ఉన్న పిల్లలకు హోమ్ ట్యూషన్ చెప్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. విభిన్న ప్రతిభావంతులైన ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలో వెంటనే చర్యలు తీసుకుంటామని వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు. వీరికి సంబంధించిన జాబితాను సిద్ధం చేయాలని విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధికారిని ఆయన ఆదేశించారు. జగనన్న కాలనీలలో స్థలాల కేటాయింపులో దివ్యాంగులకు ముందువరుసలో కేటాయిస్తామని ఆయన చెప్పారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ. శ్యామ్ బాబు మాట్లాడుతూ చట్ట, న్యాయపరంగా అన్యాయం జరిగితే తనను సంప్రదించాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులకు అన్ని విధాల అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. సమానత్వమనేది చాలా ముఖ్యమని, న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో డి.ఎల్.ఎస్.ఏ.ను స్థాపించినట్లు తెలిపారు. ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులపై తాను ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ పెడతానని చెప్పారు. బధిరుల కోసం తమ కుటుంబం ప్రత్యేక పాఠశాలను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ మధ్యకాలంలో నలుగురు దివ్యాంగులకు పెళ్లిళ్లు కూడా చేశామన్నారు.

అర్హులైన 15 మంది విభిన్న ప్రతిభా వంతులకు ల్యాప్టాప్ లను, ముగ్గురికి బ్యాక్లాగ్ కోటాలో ఉద్యోగ నియామక పత్రాలను కలెక్టర్ అందించారు. విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు కూడా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, డి.ఆర్.డి.ఏ. పి.డి. బాబూరావు, మెప్మా పి.డి. రవికుమార్, ఏ.ఎల్.ఎస్. కో-ఆర్డినేటర్ సుబ్బరావు, జిల్లా యువజన అధికారి కమల్ సా, డి.ఎస్.ఏ. చీఫ్ కోచ్ రాజరాజేశ్వరి పాల్గొన్నారు.

## రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ

**విశాలాంధ్ర-రాచర్ల :** మండల కేంద్రమైన రాచర్ల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు శనివారం రైతులకు జగనన్న భూ హక్కు భూ రక్ష పత్రాలను పంపిణీ చేశారు దాదన్ గురువాయుపల్లి పరిధిలోని గ్రామాల రైతులకు సంబంధించిన భూములకు భూహక్కు పత్రాలు మంజూరయ్యాయని వాటిని రైతులకు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ పత్రాల ద్వారా రైతులు ప్రభుత్వ పథకాలు పొందవచ్చని ఇతర ప్రయోజనాలు కూడా పొందవచ్చని అన్నారు రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎలాంటి గొప్ప కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయమని రైతులు విషయాలు గమనించాలని అన్నారు ప్రస్తుత ప్రభుత్వంలో ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు నిర్భయంగా తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి దిలీప్ కుమార్ ఆర్ఐ శివగంగిరెడ్డి మండల సర్వేయర్ సిలర్ఖాన్ ఏఎస్ఓ ఫరీదా, సుల్తాన్ బేగం, విఆర్ఓ శివయ్య, కార్యదర్శి నాయక్, వైసిపి నాయకులు సిఆర్ఐ మురళి, శ్రీరంగం కాశిరెడ్డి లతీఫ్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.10వేల విరాళం

**విశాలాంధ్ర-రాచర్ల :** రాచర్ల గ్రామంలో నిర్మించిన నూతన అయ్యప్ప స్వామి గుడి ప్రతిష్ట కార్యక్రమానికి స్పందన విద్యాసంస్థల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది 10వేల రూపాయిల విరాళాన్ని అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ సుస్మితారెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న మోటర్ బైక్

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :** ఆర్టీసీ బస్సును ప్రమాదవశాత్తు మోటర్ బైక్‌తో వ్యక్తి ఢీకొన్న ఘటన మండలంలోని చదలవాడ పశుక్షేత్రం వద్ద చోటు చేసుకుంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి కి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం ఆర్టీసీ బస్సు నాగులుప్పలపాడు నుండి ఒంగోలు వైపు వెళుతుండగా అదే సమయంలో బి నిడమానూరు గ్రామానికి చెందిన ఎస్.కె ఆషీఫ్ ఒంగోలు వెళ్తుండగా ఆ వ్యక్తి బస్సు వెనుక మోటార్ బైక్ పై వెళ్తూ బస్సును అధికమించే క్రమంలో వెనుక వైపు వెళ్తున్న వ్యక్తి అదుపుతప్పి బస్సును వెనుక భాగం ఢీకొనడంతో బైక్ పైన ఉన్న వ్యక్తి కిందపడ్డాడు అతనికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఒంగోలు ఆసుపత్రికి తరలించారు.

## వివిధ ప్రతిభావంతులను పాఠశాలలో చేర్పించాలి

**విశాలాంధ్ర-యద్దనపూడి :** వివిధ ప్రతిభావంతులైన విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని యద్దనపూడి ఉన్నత పాఠశాల అనంతవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే.పోతురాజు, ఎం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక భవిత సెంటర్ నందు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ రోజుల్లో ఈ విద్యార్థులు ఇంటికే పరిమితమై ఉండేవారని ప్రస్తుతం ప్రతి ఒక్కరూ బడిలో ఉండాలని ప్రభుత్వాన్ని సదుపాయాలను, భవిత సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు ప్రభుత్వం సబ్సిడీపై లోన్లను అందిస్తుందని అన్నారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి హరికృష్ణ, కే లక్ష్మి మాధురి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని ప్రైవేటీకరణ చేస్తున్నారు

**విశాలాంధ్ర-కనిగిరి :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియతో మొదలైతే రైతు మెడకు ఉరిబిగించినట్లేనని, జగన్ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించకపోవడంతో రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ప్రకృతి వైపరీత్యాల ద్వారా వ్యవసాయం చేయటం పెను సవాల్గా మారిందని వ్యవసాయం చేయాలంటే రైతులకు అప్పులు గుదిబండగా మారాయని అఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీల నాయకులు గగోలు పెట్టారు. శనివారం కనిగిరి ఎన్జీవో హోంలో వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వ్యతిరేకించాలని అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, పిల్లి తిప్పారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హనుమారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విద్యుత్తు వినాశకర సంస్కరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లను ఏర్పాటుపై దేశవ్యాప్తంగా రైతులు వ్యతిరేకిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమారెడ్డి

రైతులకు వ్యవసాయం చేయడమే పెను సవాల్గా మారిందని జగన్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అంటూనే మీటర్లు ఎందుకు బిగిస్తున్నారని నిలదీశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వీరారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ కు ఉరి బిగించి జగన్ రెడ్డి రైతు సంక్షేమ ప్రభుత్వంగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. జిల్లా రైతు సంఘం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ నాయకులు పాలూరి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని జగన్ ప్రభుత్వం తాను పట్టిన పంతాన్ని వీడకుండా రైతుల అభ్యంతరాలను పట్టించుకోకుండా మీటర్లను బిగిస్తే సహించేది లేదన్నారు. తెదేపా కనిగిరి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే వ్యవసారంగాన్ని సంక్షోభంలోకి నెట్టటమే అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన ఆవశ్యకత వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి పి.మోహన్, ఏఐవైఎఫ్ నాయకులు సుబ్బారావు, గొర్రె ముచ్చు తిరుపాలు బండి తెరుపాలు రామయ్య, యర్రంరెడ్డి నాగిరెడ్డి, శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

## అండర్ -19 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**విశాలాంధ్ర-పంగులూరు :** అండర్ -19 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జూనియర్ కాలేజీ క్రీడా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం.ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో స్థానిక మా గుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యార్థులకు ఖోఖోలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికలో రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, ఎస్.ఆర్.ఆర్ ఖోఖో అకాడమీ కోచ్ డిఎల్ రెడ్డి, డ్రీమ్స్ జూనియర్ కళాశాల పూసపాడు పి.డి. కె ప్రసాద్, సీనియర్ జాతీయ ఖోఖో క్రీడాకారుడు ఏ శివనాగిరెడ్డి పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఖో ఖో అండర్ -19 పాల్గొంటారు. పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలకు చెందిన ఎం మంత్రు నాయక్, ఎన్ షాలోన్ రాజు, సిహెచ్ నాగరాజు, జి లక్ష్మి జీవన్ కుమార్, పి గోపీనాథ్, కె వెంకటరావు, బి.వి కృష్ణారెడ్డి, జి నాని, సిహెచ్. అభినాష్, పి గోపి, కే వినయ్, ఎం పవన్, టి శేషాద్రి, ఆర్ నాగార్జున, ఐ.ఏలియా, ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన యు.ఐసాక్, పూసపాడులోని డ్రీమ్స్ జూనియర్ కళాశాలకు చెందిన ఏపి వెంకట సుబ్బారావు, వై సాయి లక్ష్మణ్ ఎంపికయ్యారు.

మహారాజశ్రీ మార్కాపురం అరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
మార్కాపురం, ప్రకాశం జిల్లా.
ఎ.ఎస్. నెం. 93/2019

పేరూరి నీరజ - అప్పిలెంట్
వర్సెస్
పేరూరి సుబ్బరత్నం మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

టు,
(RS) షేక్ సౌకత్ తండ్రి గౌస్, వయస్సు50 సం॥లు, డో.నెం.9/248/1, 2వలైను, విశ్వనాథపురం, పొదిలి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అప్పీలు దావాను అప్పిలెంటు, రెస్పాండెంట్స్ మీద అప్పీలు దావా వేసియున్నారు. తేది 28-06-2019 న సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, దరిశి ఒ.ఎస్. 88/2009 డిక్రీ మీద అప్పిలెంటు నెంబరు 5 అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుంచి అప్పీలు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు మీకు అప్పీలు నోటీసు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని ఆర్డరు వేసియున్నారు. కావున వాయిదా తే. 23-12-2022 దిన ఉదయం గం.10-30 ని. లకు నీవు స్వయముగా కాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 23-12-2022

(కోర్టు వారి ఉత్తర్వులతో)
మదిరె శ్రీరామిరెడ్డి, అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా.
సెల్ : 94401 83063

# అన్ని కష్టాలు జగన్ వల్లే..

ప్రజలతో మాట్లాడుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో దుర్మార్గమైన పాలన సాగుతుందని ప్రజలంతా ఇదేం ఖర్మని అనుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం హనుమంతునిపాడు మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో జరిగే 'ఇదేం ఖర్మ' కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి స్వాగతం పలుకుతూ హనుమంతునిపాడు మండల నుండి సుమారు భారీగా 100 బైకులతో ర్యాలీ నిర్వహించుకుంటూ వేములపాడు గ్రామానికి చేరుకొని 'ఇదేం ఖర్మ' అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. టీడీపీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇంటింటికి తిరుగుతూ వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి నమోదు చేసుకున్న ఉగ్ర టీడీపీ శ్రేణులు సమస్యలు తెలుసుకుంటూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను వాళ్లకు వివరించే బిక్షం ఎత్తుకుంటున్నారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, గాయం తిరుపతిరెడ్డి,బ్రహ్మంగౌడ్, శివకుమారి, పోతుల సుబ్బారావు,మల్లెల తిరుపతయ్య, మల్లికార్జున, రమేష్,ఆర్.టి.ఆర్, కందుల వెంకట సుబ్బారెడ్డి, దేవిరెడ్డి రఘునాథ్ కాశిరెడ్డి, కూరాకు బాల నారాయణ యాదవ్, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, చావలి వెంకటేశ్వర్లు,మువ్వా రంగసాయి యాదవ్, జిలాని కనకరాజు, యలనాటి చిన్న కోటయ్య, రిటైర్డ్ హెచ్ఎం కోటపాటి శేషయ్య పాల్గొన్నారు.

## 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' ప్రారంభం

**విశాలాంధ్ర-చీరాల :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు శనివారం చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎంఎం కొండయ్య చీరాల మండలం వాడరేవు గ్రామ పంచాయతీలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి ప్రస్తుత వైసిపి ప్రభుత్వంపై ప్రజాభిప్రాయం కోరితే ఎప్పుడెప్పుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతాడు మా బాధలు తీరుతాయని ఎదురు చూస్తున్నామని ప్రజలు తెలుపుతున్నారని అన్నారు. టిడిపి గవర్నమెంట్లో మత్స్యకారులకు పడవలు, వలలు కొనుక్కుంటానికి 75 శాతం సబ్సిడీలు అందించే వారని ఈ వైసీపీ ప్రభుత్వంలో నలబై శాతం ఇస్తుండగా ప్రజలు తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని, ఎంఎం కొండయ్యకి సంఘీభావం తెలిపారు. వేటపాలెం మండలంలోని దేశాయిపేట పంచాయితీ అనుమల్లి పేటలో ఇంటింటికి వెళ్లి ప్రస్తుత ప్రభుత్వంపై అభిప్రాయ సేకరణ కోరగ చంద్రబాబు పరిపాలన వస్తేనే మేలు జరుగుతుందని చేనేత మీద ఆధారపడిన కుటుంబాల ప్రజలు తెలిపారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ కావటంతో తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బందు గురవయ్య ఇంటి వద్దకు విచ్చేసిన వికలాంగులకు కేక్ కట్ చేయించి శాలువాలతో వారిని సత్కరించారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కర్లపాలెం బ్రాంచి : మెయిన్ రోడ్డు, తులసి కాంప్లెక్స్, కర్లపాలెం, గుంటూరు జిల్లా, ఎపి.

NOTICE UNDER SECTION 13(2) OF ACT OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

**డిమాండ్ నోటీసు**

**ఋణగ్రహీత : శ్రీ పెరికల గైడియోన్,** తండ్రి : పి. ప్రభుదాస్, డి.నెం. 11-17, మార్పు చిన్నయ్యవారిపాలెం, గణపవరం, కర్లపాలెం, గుంటూరు జిల్లా, ఎపి. **తనఖాదారు : శ్రీ పెరికల గైడియోన్,** తండ్రి : పి. ప్రభుదాస్, డి.నెం. 11-17, మార్పు చిన్నయ్యవారిపాలెం, గణపవరం, కర్లపాలెం, గుంటూరు జిల్లా, ఎపి. **హామీదారు : శ్రీ పెరికల ఇర్మియ,** తండ్రి : పి. ప్రభుదాస్, డి.నెం. 11-17, మార్పు చిన్నయ్యవారిపాలెం, గణపవరం, కర్లపాలెం, గుంటూరు జిల్లా, ఎపి.

| ఫెసిలిటీ / లోన్ | అమౌంట్ (రూ.) | సమయం | బకాయి మొత్తము (రూ.) ది. 31-12-2020 |
|---|---|---|---|
| Housing Loan | రూ.5,00,000/- | 23/12/2011 | Rs. 3,30,975/- |

**ప్రాథమిక హామీ :** ఎ) గుంటూరు జిల్లా, బాపట్ల సబ్ డిస్ట్రిక్ట్, పెదగొల్లపాలెం పంచాయితీ, గణపవరం గ్రామం, డి.నెం. 449/2 వద్ద మీలో నెం.2 కి చెందిన ఎకరా 0.04 సెంట్ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** పెరికల శామ్‌సన్ గారి స్థలము, **పడమర :** పెరికల ఇజ్రాయిల్ అలియాస్ సింగయ్య గారి స్థలము మరియు ఇల్లు, **ఉత్తరం :** మార్పు ప్రకాష్‌రావు గారి స్థలము, **ఉత్తరం :** పెరికల రత్నరాజు గారి ఇంటి స్థలము.

అమ్మా / అయ్యా,
**విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.**
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హౌసింగ్ లోన్** క్రింద మా **కర్లపాలెం** బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 01-03-2021న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
**SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**
**తేది : 23-02-2022** సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కర్లపాలెం బ్రాంచి : మెయిన్ రోడ్డు, తులసి కాంప్లెక్స్, కర్లపాలెం, గుంటూరు జిల్లా, ఎపి.

NOTICE UNDER SECTION 13(2) OF ACT OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

**డిమాండ్ నోటీసు**

**ఋణగ్రహీత : శ్రీ మద్దిబోయిన తిరుపతయ్య,** తండ్రి : పరశురామయ్య, డి.నెం. 6-146, పేరలి, కర్లపాలెం మండలం, గుంటూరు జిల్లా, ఎపి-522111. **తనఖాదారు : శ్రీ మద్దిబోయిన తిరుపతయ్య,** తండ్రి : పరశురామయ్య, డి.నెం. 6-146, పేరలి, కర్లపాలెం మండలం, గుంటూరు జిల్లా, ఎపి-522111. **హామీదారు : శ్రీ వై. సురేష్,** తండ్రి : ఏసయ్య, డి.నెం. 13-137, బాతులవారిపాలెం, గణపవరం, గుంటూరు జిల్లా, ఎపి-522111.

| ఫెసిలిటీ / లోన్ | అమౌంట్ (రూ.) | సమయం | బకాయి మొత్తము (రూ.) ది. 15-02-2022 |
|---|---|---|---|
| Housing Loan | రూ.5,00,000/- | 06/01/2015 | Rs. 3,92,266.04/- |

**ప్రాథమిక హామీ :** ఎ) గుంటూరు జిల్లా, సర్పరాపుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ డిస్ట్రిక్ట్, కర్లపాలెం మండలం, పేరలి గ్రామం మరియు పంచాయితీ నందు నెం. 2 కిచెందిన డి.నెం. 649/8 (48.4 చ॥గ॥లు), 649/9 (96.8 చ॥గ॥), 649/10 (19.3 చ॥గ॥లు) మొత్తం 164.5 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** మద్దిబోయిన బాలరాజు గారి స్థలం - 4 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గంలో 76 లింకులు. **పడమర :** బ్రూలా ముత్యాలు గారి స్థలం - 63 లింకులు, **ఉత్తరం :** బ్రూలా ముత్యాలు గారి స్థలం - 49 లింకులు, **ఉత్తరం :** మద్దిబోయిన శేషయ్య గారి స్థలము - 48 లింకులు.

అమ్మా / అయ్యా,
**విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.**
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హౌసింగ్ లోన్** క్రింద మా **కర్లపాలెం** బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 01-03-2021న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
**SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**
**తేది : 23-02-2022** సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని మండల అధ్యక్షులు బచ్చలకూరి చిన్నకాశయ్య ఆధ్వర్యంలో దివ్యాంగ సోదరులు ఎంపీడీఓ వసంతరావునాయక్‌కు శనివారం వినతులు చేసుకున్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయానికి ర్యాలీగా వెళ్ళి సమస్యలు వివరించి పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎంపీడీఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామంటూ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బచ్చలకూరి చిన్నకాశయ్య, మురికిపూడి వెంకటయ్య, దగ్గుల బ్రహ్మానందరెడ్డి, మురికిపూడి మరియదాసు, ఆశీర్వాదం, నిరీక్షణబాబు, ప్రసాద్, నాగయ్య, సుధాకర్ తదితరులున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురికి వీల్ ఛైర్స్‌ను ఎంఈఓ ఎస్ సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాసు చేతుల మీదుగా అందజేశారు. విభిన్న ప్రతిభావంతులకు అందరూ ప్రేమను పంచి వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపి ఆరోగ్యంగా ఉండేలా కృషి చేయాలని ఎంఈఓ చెప్పారు. ప్రభు చారిటబుల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు ప్రభుదాసు దివ్యాంగులకు టిఫిన్ బాక్సులు, స్వీట్లు యిచ్చారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ఉషా, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కు పొందాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : 18 సంవత్సరాల వయసు నిండిన యువత, విద్యార్థులు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కె.యుగకీర్తి అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు యువతను ఉత్సాహపరిచి ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు ఓటు హక్కు దరఖాస్తుకు చివరి తేదీ కావడంతో అందరి చేత ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రసాయనాలు లేని వ్యవసాయం మన ధ్యేయం కావాలి

రైతులకు ప్రాజెక్ట్ మేనేజర్ సూచన

విశాలాంధ్ర-తాళ్లూరు : రసాయనాలు లేని వ్యవసాయం రైతులందరి ధ్యేయంగా ఉండాలని ప్రకాశం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వి సుభాషిణి అన్నారు. మండలంలోని దోసకాయల పాడు గ్రామంలో క్షేత్ర పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంఘాల రైతులకు ప్రకృతి వ్యవసాయం పై శనివారం అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సమతౌల్యతకు, ఆరోగ్యం కాపాడుకోవడానికి ఎంతో ఉపకరిస్తుందని ఆమె తెలిపారు. రసాయనాల అవశేషాలు లేని ఆహారాన్ని తిన్నట్లయితే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆమె తెలిపారు. మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు మాట్లాడుతూ మిరపలో సాధారణంగా వచ్చే తెగుళ్లను వాటి నివారణకు ప్రకృతి సిద్ధంగా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు భార్గవి, వీరాంజనేయులు, ప్రకృతి సాగు సిఆర్పిలు, ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలు పూర్తి చేసేందుకు చర్యలు

విశాలాంధ్ర-చీరాల : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శనివారం జగనన్న కాలనీలు సందర్శించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చీరాల మండల అభివృద్ధి అధికారి నేతాజీ అన్నారు. శనివారం వాడరేవు సచివాలయంలో చీరాల మండల అభివృద్ధి అధికారి నేతాజీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ మాట్లాడుతూ డిసెంబర్21కల్లా జగనన్న కాలనీలు పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామని, ప్రతి శనివారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ అధికారులు పాల్గొని జగనన్న కాలనిలలో ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే కొన్ని ఇళ్ళు పూర్తి అయిపోగా ఇంకా మొదలు పెట్టని ఇళ్ళను లబ్ధిదారులతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, ఈ రోజు బుర్లవారిపాలెం పంచాయతీ, వాడరేవు పంచాయతీలలో ఉన్న జగనన్న ఇళ్ళను పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడరేవు పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## గంటా పద్మావతి అకాల మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు

విశాలాంధ్ర-చీరాల : ప్రముఖ ఇంగ్లీషు అధ్యాపకులు, చీరాల విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల కమిటీ సభ్యులు గంటా అనిల్ కుమార్ మాతృ మూర్తి అకాల మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని పలువురు ప్రముఖులు తెలిపారు. గంటా అనిల్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాల్లో వారి మాతృమూర్తి గంటా పద్మావతి తన తోడ్పాటును అందిస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పేద, బడుగు బలహీన వర్గాలకు, వృద్ధులకు, దివ్యాంగులకు, విద్యార్థులకు ఆర్థిక పరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఉండే వారని, గంటా పద్మావతి మరణ వార్త విని ఆర్థిక పరమైన సహాయం పొందిన వారు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# వైసీపీకి వెనుకబడిన కులాలే వెన్నెముక

– ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి : వైసీపీ ప్రభుత్వానికి బీసీలు అంటే సమాజంలో వెనుకబడిన తరగతుల వారు కాదని వెనుకబడిన కులాలే వెన్నెముకని అని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీల అభివృద్ధికి 56 కార్పొరేషన్ల ఏర్పాటుచేసి అభివృద్ధి పనుల ప్రణాళికను సిద్ధం చేస్తున్నారన్నారు. బీసీలకు సమాజంలో ఆర్థిక పరిపుష్టి సాధించడానికి జగనన్న చేదోడు, వైయస్సార్ నేతన్న హస్తం, మత్స్యకార భరోసా ద్వారా రాష్ట్రంలో బీసీలకు ఆర్థిక చేయూత ఇచ్చిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. తెదేపా ప్రభుత్వం బీసీలను ఓటు బ్యాంకుగానే చూసిందని వైసీపీ ప్రభుత్వం బీసీల పక్షపాతని వారి అభివృద్ధికి జగన్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వానికి బీసీలందరూ మద్దతుగా నిలిచి డిసెంబర్ 7వ తేదీ విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జైహో బీసీ మహాసభను నియోజకవర్గంలోని బీసీల అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వికేంద్రీకరణతో రాష్ట్ర అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పిటిసి కస్తూరిరెడ్డి, ఎంపీ దంతలూరి ప్రకాశం, ఏపీ మెడికల్ బోర్డు సభ్యులు పెరుగు మురళీకృష్ణ, పెన్నా వెంకటేశ్వర్లు కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, తిరుపతయ్య, పెన్నా ఏడుకొండలు పల్లా మాలకొండరావు, కంటూ గురవయ్య, జానీ, దాసరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతుల దినోత్సవం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువు విద్యావనరుల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం యంఇఓ శామాల్ జాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ కె దాసు, మండల అభివృద్ధి అధికారి, రాజ్య లక్ష్మి, ఐఇఆర్పీ డి లక్ష్మి మండల విద్యవనరుల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విభిన్న ప్రతిభా వంతులకు ప్రభుత్వం వారు అందించిన వీల్ చైర్స్, సిపి చైర్స్, రోలేటర్స్, వినికిడి పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభావంతులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని చింతల గ్రామంలో మిరప, మినుము, బొబ్బర్లు పంటలను మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ శనివారం పరిశీలించారు. మిరప పంటలో తామర పురుగు ఉధృతిని అరికట్టడానికి పసుపు, నీలి రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాల పనులను వేగంగా పూర్తి చేయాలి

భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

విశాలాంధ్ర-మార్టూరు : ప్రజల వద్దకు పాలన తెచ్చేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని డిఎల్‌డిఓ సువార్త అన్నారు. శనివారం మండల పరిధిలోని కొలలపూడిలో ప్రభుత్వ భవనాలు పనితీరును మండల స్థాయి అధికారులతో పరిశీలించారు. సచివాలయం, హెల్త్ సెంటర్, జగనన్న ఇళ్ల కాలనీలను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ ఎం.సతీష్ కుమార్‌ను కోరారు. ఈ నెల 21న ఇళ్ల కాలనీ పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. డబ్బులు ఇబ్బందిగా ఉన్నందున ఇళ్ల నిర్మాణం చేపట్టలేదని కొందరు లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకురాగా హౌసింగ్ ఏఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇళ్ల నిర్మాణం బిల్లులు చెల్లింపులో జాప్యం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కాలనీలో త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఆర్.డబ్లుస్ ఏఈ రవిని కోరారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఏ. ఎఇ శ్రీనివాసరావును కోరారు. ఉపాధిహామీ పథకం కింద లబ్ధిదారులకు సహకారం అందిచాలని ఏపిఓ లక్ష్మీనారాయణను కోరారు. వెలుగు పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు సహకారం అందిచాలని ఏపీఎం రాజరత్నంను కోరారు. ఆగిన సచివాలయాల నిర్మాణాపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి భవాని, తహశీల్దార్ వెంకటశివరామిరెడ్డి, ఎండివో నితిన్, ఈఓఆర్‌డి సురేష్, కార్యదర్శి లక్ష్మీ ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సిరి వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలోని లింగారెడ్డి కాలనీలో ఉన్న సిరి వృద్ధాశ్రమంలో మార్కాపురం నియోజకవర్గ బిజెపి కార్యవర్గ సభ్యుడు పివి కృష్ణారావు కుమారుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సిరి ఆశ్రమంలో ఉన్న అనాథ వృద్ధులకు దుస్తుల పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఎవరికి తోచిన విధంగా వారు సహాయ సహకారాలు అందించి వృద్ధాశ్రమానికి ఆర్థికంగా చేయూతని ఇవ్వాలని తెలియజేశారు. శనివారం వృద్ధులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మా కుటుంబానికి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకుడు కొమ్ము డేవిడ్, దాత పివికృష్ణారావు ఆయన సోదరి వాసవి, భార్య శైలజ పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిళ్లు వీల్ చైర్లు అందజేత

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ఎదురు రాళ్లపాడు గ్రామంలో శనివారం 14 మంది వికలాంగు విద్యార్థులకు ట్రై సైకిళ్లు వీల్ చైర్లు వినికిడి యంత్రాలు ఊత కర్రలను మండల విద్యాశాఖ అధికారి ఎస్ కే దాంగే షరీఫ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగ విద్యార్థుల పట్ల అందరు శ్రద్ధ చూపి వారిపట్ల అభిమానం చూపించాలన్నారు. అనంతరం వారికి ట్రై సైకిళ్లు వీల్ చైర్లు వినికిడి యంత్రాలు ఊత కర్రలు పలకల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజిఆర్‌టిలు పద్మజ, జయలక్ష్మి, వికలాంగు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులుగా ఎదగాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి వారి యొక్క సంరక్షణ మంచి ఆరోగ్యం అందించడంలో ప్రతి ఒక్కరు చేయాలని ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుంకర సునీత. జడ్పిటిసి సభ్యులు తాతపూడి మోజేసే రత్నం రాజు హాజరైనారు. ఈ సందర్భంగా సుంకర సునీత మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలతో వారికి మెలకువలు నేర్పించి అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు మనమందరం కలిసి కృషి చేయాలన్నారు. దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. జడ్పిటిసి సభ్యులు తాతపూడి మోజేష్ రత్నం రాజు మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలే తప్ప వారిపై వివక్షత చూపకూడదని తెలిపారు. అనంతరం ఆరుగురికి వీల్ చైర్లు నలుగురికి వినికిడి యంత్రాలు ఎంపీపీ జడ్పిటిసి అందజేశారు. బుక్స్, ప్యాడ్, పెన్సిల్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురా లు ఎల్ సుజాత, ఐఈఆర్‌టీ జి పిలిపిరెడ్డి, నరసింహారావు, సిఆర్‌పిలు కోటి సహేబ్, ఈశ్వరరావు, కాసిం, కోటేశ్వరరావు, శాంతి, వాని, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తాసిల్దార్ ప్రసాద రావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని నాగిరెడ్డిపల్లి గార్లదిన్నె మర్రిపాలెం కొనకనమిట్ల గ్రామాల్లో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు అందరూ తమ ఓటు హక్కును బిఎల్‌ఓల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటుకు ఆధార్ సంఖ్య ఫోన్ నెంబర్లను సంబంధిత బిఎల్‌ఓ దగ్గర లింక్ చేయించుకోవాలని కోరారు. అంతే కాకుండా మరణించిన వారి ఓట్లను అత్తవారింటికి పోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలన్నారు. ఈ ప్రత్యేకఓటర్ నమోదు కార్యక్రమం నేడు అనగా ఆదివారం నాలుగో తేదీ అన్ని గ్రామాల్లో నమోదు చేయడం జరుగుతుందని బిఎల్‌ఓలకు విఆర్వోలకు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రఘురామయ్య, శ్రీకాంత్, సుధాకర్, సుజాత, కే రాజకుమారి పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్‌లో మరమ్మతులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక విద్యుత్తు ఉప కేంద్రంలో పసుపు గళ్ళ ఫీడర్లో సాంకేతిక లోపం తలెత్తగా శనివారం ఏఈ జే భూరాజు ఆధ్వర్యంలో సాంకేతిక సిబ్బంది మరమ్మతులు చేశారు. దీంతో పసుపు గళ్ళ ఫీడర్లో విద్యుత్తు సమస్యను పరిష్కరించి ముందస్తు సమాచారం ప్రకారం విద్యుత్ సరఫరా చేశారు. లైన్ మాన్‌లు పివి రామాంజనేయులు, సోమ్లానాయక్, కోటేశ్వరరావు, ఎస్కే మాసూమ్ మస్తాన్, గురవయ్య, కాంట్రాక్టర్ ఎస్కే ముస్తాక్, రాజేష్, బాల ఎల్లమంద, మణికంఠ, స్వామి నాయక్. నారాయణ పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు సహకారం అందిస్తా

విశాలాంధ్ర-సంతనూతలపాడు : విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తామని ఎంపీపీ బి విజయ అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం నందు శనివారం జరిగిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం కార్యక్రమంనికి హాజరై మాట్లాడారు. ఎంపీడీవో డివిస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని వికలాంగ విద్యార్థులను గుర్తించి సదరం సర్టిఫికెట్లు ఇప్పించాలని వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచించారు. అనంతరం వికలాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ వీల్ చైర్స్ రొలేటర్స్ వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్శి నాగమణి, ఎంఈఓ సనత్ కుమార్, హై స్కూల్ హెచ్ఎం పి రామారావు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం అంటూ అప్పుల ఊబిలోకి నెట్టారు

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలని మార్కాపురం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 34వ బ్లాక్‌లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మూడవరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుల నారాయణరెడ్డి పాల్గొని పలు వీధుల్లో ఇంటింటికి వెళ్లి వారు పడుతున్న ఇబ్బందులను, ప్రజా వైఫల్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా నాయకుడు తమ ఇంటిముందుకు వచ్చాడంటూ స్థానికులు హారతులతో పుల వర్షం కురిపించారు. రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న ఈ పోరాటానికి ప్రజలంతా మద్దతు తెలపాలని నారాయణరెడ్డి వారిని కోరారు. ఇందుకోసం తెదేపా అధిష్టానం ప్రవేశపెట్టిన 92612 92612 నంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి భాగస్వాములు కావాలన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన ఈ ముఖ్యమంత్రి అభివృద్ధి పథంలో నడుపుతాడని అందరూ అనుకుంటే ఇందుకు భిన్నంగా ఈ మూడున్నరెళ్ళలో 5లక్షల కోట్ల అప్పుల ఊరిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టాడన్నారు. ఈ అధికార పార్టీ నాయకులు చేస్తున్న పనులకు ఏ ఒక్క కుటుంభం లోనైనా సంతోషం ఉందా అని నారాయణరెడ్డి ప్రశ్నించారు. ఇదంతా గమనించి వచ్చే ఎన్నికల్లో తగు నిర్ణయం తీసుకోవాలని ప్రజలను నారాయణరెడ్డి కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వక్కలగడ్డ మల్లిఖార్జున్, కందుల రామిరెడ్డి, తాల్ల పల్లి సత్యనారాయణ, ఆలంపల్లి శ్రీను, చిన్న, గఫార్‌తో పాటు మరి కొందరు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

సిఐ కే శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పామూరు : రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ఆటోలు నడపాలని లేని పక్షములో జరిమానాలతో పాటు కేసులు కూడా నమోదు చేయాల్సి వస్తుందని సిఐ కె శ్రీనివాసరావు హెచ్చరించారు. శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్స్‌కు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోకి ఇన్సూరెన్స్, డ్రైవర్ కు లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని, యూనిఫాం ధరించాలన్నారు. పరిమితికి మించి ఆటోలో ఎక్కించరాదన్నారు. మద్యం సేవించి ఆటో నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా కేటాయించిన స్టాండ్ లోనే ఆటోలో నిలపాలన్నారు. నిబంధన అతిక్రమిస్తే జరిమానాలతో పాటు కేసును నమోదు చేస్తామన్నారు. ఈ సందరరేగా డ్రైవర్స్ కి గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ కే సురేష్ బాబు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్యక్రమంలో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో సుదీర్ఘకాలము నుండి కంటి డాక్టర్‌గా వైద్య సేవలు అందిస్తూ నూతనంగా గృహప్రవేశం చేస్తున్న ఏనుగంటి శ్రీనివాసరావు ధర్మపత్ని అరుణ దంపతులను కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అక్షింతలతో ఆశీర్వదించారు. శనివారము వేద పండితులు కుమార స్వామి ఆధ్వర్యంలో శ్రీ రమా సమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. మధ్యతరగతి, సామాన్యులకు సైతం అందుబాటులో కంటి వైద్యం అందుబాటులోకి తీసుకొని వచ్చి దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికముగా ఆపరేషన్లు నిర్వహిస్తూ ఎంతోమందికి కంటి చూపును డాక్టర్ శ్రీనివాసరావు అందించారని దారపనేని అభినందించారు.

## ఓటు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదు కార్యక్రమంపై దోర్నాల తహశీల్దార్ ఏ వేణుగోపాల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల తహసీల్దార్ ఏ.వేణుగోపాలరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి.షేక్షావలి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఏనుగుల రవికుమార్, గణిత శాస్త్ర అధ్యాపకులు చిట్యాల రమణారెడ్డి, బాటనీ అధ్యాపకులు వి.హార్లీ జయరాజ్, హిస్టరీ అధ్యాపకులు సిహెచ్ కృష్ణారెడ్డి, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు బొటుకు ఎల్లారావు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు పి రాజేష్, ఇంగ్లీష్ అధ్యాపకురాలు రోహిణి, తెలుగు అధ్యాపకురాలు కే రాజేశ్వరి, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఎన్ వి నాగలక్ష్మి, కామర్స్ అధ్యాపకులు ఏ లక్ష్మీ ప్రసన్న, కళాశాల జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సాగర్ పాల్గొన్నారు.

## మేనరికపు వివాహాలు వద్దు

విశాలాంధ్ర.-సింగరాయకొండ :

స్థానిక ఎం.పీ.పీ. పాఠశాల ఆర్.ఎస్ భవిత విద్యాకేంద్రం నందు అంతర్జాతీయ విన్న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి బి.శివన్నారాయణ పాల్గొని మాట్లాడుతూ మేనరికపు పెళ్ళిళ్ళు వలన విభిన్న ప్రతిభావంతులైన పిల్లలు పుడతారని, సమాజంలో మేనరికపు వివాహాలపై అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు అన్నిరంగాలలో ప్రత్యేక అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. చిన్నారులకు మిఠాయిలు, బహుమతులు, విద్యా ర్థులకు వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు బత్తల రమాదేవి, అర్రిబోయిన రాంబాబు, ఉపాధ్యాయురాలు షకీలా, సమ్మిళిత విద్యా శిక్షకులు వెంకటరెడ్డి, శోభ, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు బ్రహ్మయ్య, కృష్ణయ్య, లైన్ ఇన్స్పెక్టర్ సురేష్, శీలం జగదీష్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదరించాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : వికలాంగుల పట్ల ప్రేమ ఆదరణ చూపాలని, అలాగే వారిని మనతో పాటు సమానంగా చూసుకోవాలని, ఎంఈఓ మస్తాన్ నాయక్ తెలియజేశారు. శనివారం దోర్నాల భవిత కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు. దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంఈఓ, మస్తాన్ నాయక్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం దివ్యాంగులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందగిరి వర్ధన్, షేక్ షరీఫ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడికు పెన్షన్ అందజేత

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని ఎనికపాడు గ్రామానికి చెందిన కోతి కోటయ్య ఆరోగ్యం బాగాలేక హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ తలారి వెంకట్రావు వాలంటీర్ మేడిద సుధీర్‌లు హాస్పిటల్‌కి వెళ్లి కోటయ్యకు పెన్షన్‌ను అందజేశారు.

## ఆటో కారు ఢీ – వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఆటో– కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన. మండలం లోని ఎడవల్లి సమీపంలో శనివారం జరిగింది. అందిన సమాచారం మేరకు ఆత్మకూరు నుండి శ్రీశైలం వెళ్తున్న షేక్ రసూల్ మీయ (62) సున్నిపెంట గ్రామానికి చెందిన ఇతను మృతి చెందాడు. అదే సమయంలో కారు ఆటో ఢీ కోనడంతో తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. దీంతో ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చేసరికి మృతి చెందాడు. మృతుడికి ఒక కూతురు, ఇద్దరు కుమా రులు కలరు. ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చదువుతోనే గుర్తింపు

విశాలాంధ్ర-చీరాల : సమాజంలో మనిషికి చదువుతోనే గుర్తింపు లభిస్తుందని చదువుని ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దని సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ అంకినీడు, సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాసన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని,దాతలు అందిస్తున్న తోడ్పాటుని అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును ఇచ్చేందుకు తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జాయింట్ ఐజిటి సరోజ,ఏఎస్ డబ్ల్యు యువస్వరూప, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్,ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు – రైతు కూలీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-అర్ధవీడు :

రైతులు – రైతు కూలీల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం అర్ధవీడు మండలం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన మొదటి విడత వైఎస్ఆర్ జగన్ అన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకాన్ని ఎమ్మెల్యే అన్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ సుమారు 115 సంవత్సరాల క్రితం జరిగిన భూ సర్వేలను ఇప్పటికి మనం పాటిస్తున్నామని ఇప్పుడు వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం 5000 కోట్ల ఖర్చుతో రైతులకు ఎటువంటి ఖర్చు లేకుండా భూ రక్షణ శాశ్వత భూ హక్కు పథకం కింద ఖర్చు ప్రభుత్వం భరించి రైతులకు మేలు చేసే విధంగా రూపొందించ బడిందని అన్నారు. వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు రక్ష పథకం ప్రతి ఒక్క రైతులు వినియోగించుకోవాలని శాసనసభ్యులు అన్నా రాంబాబు తెలిపారు. మండలంలోని దొనకొండ ఇలాకాలో రైతులకు శాశ్విత భూ హాక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేదూరి వెంకట్రావు, జెడ్పిటిసి చెన్నా విజయ,సర్పంచ్ మునగాల వసంతమ్మ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుముల సమక్షంలో టీడీపీలోకి చేరికలు

**విశాలాంధ్ర-గిద్దలూరు :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో కొమరోలు మండలం అల్లీనగరం పంచాయతీకి చెందిన చప్పర్ల రామయ్య, చప్పర్ల సాయి కుమార్, బొందిగల వెంకట సుబ్బయ్య, పేరాల నర్సయ్య, నక్క శ్రీను, అక్కి సీతా రామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీకి చెందిన 25 కుటుంబాలు వైసిపిని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి వారికీ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ పాలనలో సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే విసుగెత్తి పోయి తెలుగుదేశంతోనే సంక్షేమం సాధ్యం అని ప్రతీ ఒక్కరూ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని టీడీపీలో చేరిన నక్కా కరెంట్ పుల్లయ్య, ఆవులమంద వెంకటేశ్వర్లు, సోమనబోయిన చిన్నన్న, బాల గురప్ప, చలవర్తి రసూలయ్య, స్వర్ణ ప్రవీణ్, నక్క పెద్ద పుల్లయ్య, చెరుకూరి కేశవ, నక్క అల్లూరయ్య, సోమనబోయిన నారాయణ, గగ్గెర అల్లూరయ్య, ఆవులమంద రాయుడు, సోమనబోయిన పెద్ద గురవయ్య, బాల గురవయ్య, చిన్న గురవయ్య, చిన్న నారాయణ, పెద్ద నారాయణ,

గంజిరబోయిన రమణ, మోటాపోతుల కిరణ్ (వైశ్య) సోమనబోయిన బాలయ్య, పేరాలా రత్నం, పేరాలా శ్రీను, కదిరిపోగు వినోద్, సురే చిన్న తిరుమలయ్య, కాలే వెంకట రమణ, తాలపల్లె కేశవ్, షేక్ మహబూబ్ వలి, కోవూరి సుబ్బారాయుడు షేక్ రసూల్, సిద్దయ్య, అక్కి జయప్రకాశ్‌రెడ్డి, పెద్ద గురవయ్య (చిలక) మరియు రామస్వామి, బిజ్జాల తిరుమల రెడ్డి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు :** ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి కల్పన డిమాండ్ చేశారు. శనివారం హనుమంతునిపాడు మండల కేంద్రంలో జరిగినటువంటి మధ్యాహ్న భోజన పథక కార్మికుల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని వారు ప్రసంగించారు. కల్పన మాట్లాడుతూ భోజన కార్మికులు పనిచేస్తున్న వారందరిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలానే మెను ఛార్జీలు 20 రూపాయలకు పెంచాలని మార్చిన మెనూలో హార్ట్ పొంగల్, సాంబార్, బాత్ ఆకుకూర,అన్నం తొలగించాలని పెరుగుతున్న ధరలు కనుగొనగా బడ్జెట్ పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు, మాలకొండయ్య మాట్లాడుతూ కార్మికుల పట్ల రాజకీయ వేధింపులు అరికట్టాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ యూనిఫామ్ ఇవ్వాలని ప్రతి స్కూలుకు వంట పాత్రలో తగినన్ని సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాడ్‌లతో కూడినటువంటి అర్జీని

మండల ఎంఈఓ పెద్దిరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు బొప్పరాజు లలితమ్మ,షేక్ మౌలాబి,మేళం శాంతకుమారి, శెట్టి కొండమ్మ,సర్పిడి అచ్చమ్మ, రేల ఈశ్వరమ్మ,రాయల విజయమ్మ,ఆర్ లక్ష్మీదేవి, కందుల ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గీతా జయంతి..శోభాయాత్ర

**విశాలాంధ్ర-గిద్దలూరు :** గిద్దలూరు పట్టణంలో ఉండే రామకృష్ణ ధ్యాన మందిరం అధ్యక్షులు పూనూరు హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో సాయంత్రం ఆంజనేయ స్వామి నుండి పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించడం జరిగినది. శ్రీకృష్ణ పరమాత్మను మనసారా పిలిసినట్లయితే మన ఇంట ఆనందంగా మనల్ని కాపాడుతూ ఉంటారని తెలియజేశారు. ఉదయం రామకృష్ణ ధ్యాన మందిరం నందు గీతా జయంతి సారాంశాన్ని వివరించారు. అనంతరం పాల్గొన్న భక్తాదులకు భోజన సౌకర్యం కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పిడతల సాయి కల్పనారెడ్డి స్థానిక బాలికల ప్రధానోపాధ్యాయురాలు కొండా లక్ష్మీదేవి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాలేరు బ్రహ్మానందరెడ్డి, ఎల్‌ఐసి వెంకటేశ్వర్లు, మేకల రాజు, సత్య జ్ఞానానంద గురుజి, గరే సత్యనారాయణ, బత్తెం ఓబులేసు, శ్రీకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్యక్రమంలో ముత్తుముల

**విశాలాంధ్ర-గిద్దలూరు :** గిద్దలూరు మండలం నరవ బయనపల్లె గ్రామంలో టిడిపి యూత్ బూనబోయిన శేఖర్ యాదవ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయాలు నిర్వహించుకునేందుకు టెండర్లకు ఆహ్వానం

**విశాలాంధ్ర-గిద్దలూరు :** ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రధాన జాతీయ రహదారి అనుకొని ఉన్న ఖాళీ స్థలాలను వ్యాపార సముదాయాలను నిర్వహించుకునేందుకు 15 సంవత్సరాల ఒప్పందంతో లీజుకు ఇవ్వడం జరుగుతుందని ఏపీఎస్ఆర్టీసీ డిఎం బి చంద్రశేఖర్ తెలిపారు. బస్టాండ్ ఆవరణలో 16 సెంట్లు ఆర్టిసి కు సంబంధించిన భూమి ఉందని ప్రజలకు, వ్యాపారవేత్తలకు బస్టాండ్ ఆవరణలో తమ వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకునేందుకు టెండర్ల ద్వారా ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఈ టెండర్లు ఈ నెల నాలుగో తేదీ ఉదయం 10:30 నిమిషాల నుండి 19వ తేదీ సాయంత్రం 5 వరకు టెండర్లు దాఖలు చేసుకోవచ్చని తర్వాత 20వ తేదీ నెల్లూరు ఆర్టీసీ జోనల్ ఆఫీసులో టెండర్లు పరిశీలించి టెండర్లు వేసిన దరఖాస్తుదారుడికి స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఉత్సాహవంతులు వ్యాపారవేత్తలు చేసుకోవాలని డిఎం బి చంద్రశేఖర్ కోరారు. ఈ టెండర్లకు సంబంధించిన పూర్తి వివరాలను ఏపీఎస్ఆర్టీసీ వెబ్సైట్ లో పొందగలరని చెప్పారు.

## ఉగ్ర విజయం తథ్యం..

**టీఎన్ఎస్‌వీ జిల్లా మాజీ కార్యదర్శి పోకా నాయుడు**

**విశాలాంధ్ర-పామూరు :** 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో కనిగిరి నియోజకవర్గం నుండి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయం తథ్యం అని ప్రకాశం జిల్లా మాజీ టీఎన్ఎస్ వి కార్యదర్శి పోకనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజలలో విపరీతమైన వ్యతిరేకత, నాయకుల అరాచక పాలన, అవినీతి, కక్ష సాధింపు తదితర అంశాలన్నీ ప్రజలు గమని స్తున్నారని, నియోజకవర్గంలో ఏ మండలం చూసిన ఉగ్రకు జనాదరణ భారీ ఎత్తున ఏర్పడుతుందని పోకానాయుడు ఆశాభవం వ్యక్తం చేశారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి విపరీతమైన స్పందన వస్తుందని ప్రజలు వాస్తవాలు గ్రహించే తరుణం ఆసన్నమైందని పోకనాయుడు తెలిపారు.

## జంకెను కలిసిన మంత్రి సురేష్

**విశాలాంధ్ర-మార్కాపురం :** వైసీపీ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురు జంకె నివాసంలో కొద్దిసేపు జిల్లా రాజకీయాలపై, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించుకున్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. మొదట తన నివాసానికి చేరుకున్న మంత్రి సురేష్‌కు జంకె వెంకటరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సురేష్ జంకెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ

**విశాలాంధ్ర-కనిగిరి :** కనిగిరి సాయిబాబా దేవస్థానంలో శనివారం అయ్యప్ప స్వాములకు రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్న సంతర్పణ చేశారు. షిరిడి సాయిబాబా దేవస్థానంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, వెంకట్రావు, వైద్యులు సుబ్బారెడ్డి, గుత్తి శ్రీధర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అయ్యప్పలకు అన్నదానం చేసి స్వాముల దీవెనలు పొందారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**సబ్ కలెక్టర్ మాధవన్ పిలుపు**

**విశాలాంధ్ర-మార్కాపురం :** భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకొని భవిష్యత్తులో జరగబోవు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సబ్ కలెక్టర్ సేదు మాధవన్ పిలుపునిచ్చారు. ఓటరు నమోదు అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా మాధవన్ శనివారం స్థానిక ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల, ఇందిర ఇంజనీరింగ్ కళాశాల, స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల చైర్మన్లు డాక్టర్ ఎం షంషీర్‌అలీబేగ్, వెన్నా హనుమారెడ్డి, మునిసిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్, తహశీల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎలక్షన్ అధికారి, డీటీ ఎస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే జంకె పిలుపు**

**విశాలాంధ్ర-మార్కాపురం :** విద్యతో పాటు ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని జిల్లా వైసీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. ఎంఎస్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వైయస్ క్రీడా వికాస కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మార్షల్ ఆర్ట్స్ స్కూల్ మాస్టర్ మారంరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. జంకె మాట్లాడుతూ క్రీడలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అందులో భాగంగానే డివిజన్ కేంద్రమైన మార్కాపురంలో డాక్టర్ వైయస్ క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లా, రాష్ట్ర స్తాయిలో ఎంఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ విద్యార్థులు వివిధ స్థాయిల్లో మెడల్స్ సాధించడం హర్షణీయమని అన్నారు. ఏపీయూడబ్ల్యుజే నాయకులు ఎన్‌వి రమణ, ఎంఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ మాస్టర్ తోట ప్రసాద్, పట్టణ స్పోర్ట్స్ యోగ క్లబ్ అధ్యక్షులు బి.శ్రీనివాసరెడ్డి, జిల్లా ఫెడరేషన్ సెక్రటరీ సుబ్బారావులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ ప్రవేశ పరీక్షల్లో 2వ ర్యాంక్ సాధించిన సాయి శ్రీనివాస్

**విశాలాంధ్ర-మార్కాపురం :** అల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఆధ్వర్యంలో గత నెల 6వ తేది జాతీయ స్థాయిలో జరిగిన (డిఎం) సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలలో మార్కాపురం పట్టణానికి చెందిన డాక్టర్ గుర్రం సాయి శ్రీనివాస్ దేశంలోనే రెండవ ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించారు. సాయి ప్రముఖ అర్థోపెడిక్ డాక్టర్ జి.మోహన్ రామ్, డాక్టర్ రాధిక దంపతుల ఏకైక కుమారుడు. ఈయన 2014వ సంవత్సరంలో నాటి ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ఎంసెట్ ప్రవేశ పరీక్షలో ప్రథమ స్థాయి ర్యాంకు సాధించి ఆ రోజు కూడా చరిత్ర సృష్టించారు. అనంతరం ఈయన పాండిచ్చేరిలోని ప్రఖ్యాత జిప్మర్ మెడికల్ కాలేజీలో యంబీబిఎస్ పూర్తి చేసి అనంతరం అక్కడే యమ్‌డి కోర్సుకు జరిగిన ప్రవేశ పరీక్షలో తొలి ప్రయత్నంలోనే 7 ర్యాంకు సాధించి పిడియాట్రిక్స్, ఆప్తమాలజీ, మెడిసిన్ కోర్సులలో గోల్డ్ మెడల్ సాధించారు. ప్రస్తుతం పాండిచేరిలో ఈయన చేస్తున్న యమ్‌డి పిడియాట్రిక్స్ కోర్సు ఈ నెల చివరి నాటికి పూర్తి కానుంది. ఎయిమ్స్ పరీక్షలో దేశ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన సాయి శ్రీనివాస్ వచ్చే జనవరిలో డియమ్ కోర్సులో చేరనున్నట్లు ఆయన తండ్రి డాక్టర్ జి.మోహన్ రాం తెలిపారు. దేశ స్థాయిలో ఎయిమ్స్‌లో 2వ ర్యాంకు సాధించిన సాయి శ్రీనివాస్‌కు పట్టణంలోని పలువురు డాక్టర్లు, ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజి కంగా వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం నుండి మట్టిలో మాణిక్య లాగా ఎయిమ్స్ ప్రవేశ పరీక్షలో సాయి రెండవ స్థానం సంపాదించడం హర్షణీయమని పట్టణ ఆఫీసర్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు బాలశంకర్ అన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహాలు ఊరేగింపు

**విశాలాంధ్ర-తాళ్లూరు :** మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం నాలుగో రోజు అయ్యప్ప స్వామి తదితర దేవత విగ్రహాలను గంగవరం నగరంలో భారీగా ఊరేగింపు నిర్వహించారు. మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో, అయ్యప్ప, శివ స్వాముల భక్తి గీతాల మధ్య విగ్రహాలను గ్రామంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతర జిల్లా నుండి శివ స్వామి, కనకదుర్గ, వినాయక స్వామి, అయ్యప్పస్వామి తదితర వేషాలంకరణలతో కళాకారులు వివిధ విన్యాసాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో దేవతా విగ్రహాలకు టెంకాయ కొట్టి భక్తి పార్వస్వాన్ని చాటుకున్నారు. ఊరేగింపు కార్యక్రమంలో వేలాదిగా భక్తులు, మహిళా భక్తులు పాల్గొనడం విశేషం.

## దివ్యాంగులను అక్కును చేర్చుకోవాలి.

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** దివ్యాంగులను హక్కును చేర్చుకుని సమాజంలో ప్రత్యేక స్థానం కల్పించాలని వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. శనివారం మండలంలోని విద్యా వనరుల కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వారికి కావలసినటువంటి సదుపాయాలను కల్పిస్తున్నందున దివ్యాంగులు అధైర్య పడవలసిన అవసరం లేదని తల్లిదండ్రులు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దాస్ ప్రసాద్, హెడ్మాస్టర్ రమణమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చక్రవారం రామరాజు మృతి

**విశాలాంధ్ర-జెపంగులూరు :** మండల వైసీపీ బీసీ సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కర్‌రాజు సోదరుడు, బట్రాజు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జ్యోతికి మరిది అయిన చక్రవరం రామరాజు(40) తిరుపతి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయనను శనివారం సాయంత్రం స్వగ్రామమైన పంగులూరు మండలంలోని బైటమంజులూరు గ్రామానికి తీసుకువచ్చారు. భాస్కర్ రాజు సోదరులు నలుగురు. అందులో రామరాజు తిరుపతిలో ఉంటున్నారు. నాలుగు రోజుల క్రితం తిరుపతిలో ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో రామరాజు తీవ్ర గాయాలు పాలయ్యాడు రామరాజు వెనుక బైకుపై కూర్చున్న బైటమంజులూరు గ్రామానికి చెందిన మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామరాజు శుక్రవారం చనిపోవడంతో అక్కడే పోస్ట్‌మార్టం నిర్వహించి, శనివారం సాయంత్రం ఇంటికి తీసుకువచ్చారు. రామరాజుకు భార్య ఇద్దరు పిల్లలు రామరాజు పార్థవదేహాన్ని వైసిపి అద్దంకి నియోజకవర్గానికి చెందిన బాచన కృష్ణ చైతన్య పరామర్శించి నివాళులర్పించాడు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## దివ్యాంగులను చైతన్యవంతులుగా చేయాలి

**-చైర్మన్ అబ్దుల్ గఫార్**

**విశాలాంధ్ర-కనిగిరి :** దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి చైతన్యవంతులుగా చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కనిగిరి శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దోసపాడు నరసయ్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగుల సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దివ్యాంగులకు పెద్ద పేట వేశారన్నారు. దివ్యాంగులు అవయాలను మరచి స్వశక్తితో జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. పుట్టుకతోనే అంగవైకల్యం ఉన్న జీవితంలో వారు విజయాలు సాధిస్తున్నారన్నారు. ప్రతి ఒక్క దివ్యాంగులు కూడా ఆత్మవిశ్వాసముతో ముందుకు సాగాలని ఆయన కొనియాడారు. అనంతరం దివ్యాంగులకు 500 మందికి దుప్పట్లు, వీల్ చైర్స్, చెవిటి మిషన్లు, ట్రై సైకిల్లు, తోపుడుబండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రెడ్డి సంధ్య , మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, ఎస్సై దాసరి ప్రసాద్ ,బి టి ఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు, ఎంఈఓ ప్రసాద్‌రావు, వార్డు కౌన్సిలర్స్ శ్రీరామ్ సతీష్, దేవరాజు, భవిత స్కూల్ ఉపాధ్యాయులు సుఖవిత, సైమన్, దివ్యాంగుల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యంతో పుట్టిన వారిపై చిన్న చూపు వద్దు

**విశాలాంధ్ర-గిద్దలూరు :** వైకల్యంతో పుట్టిన వారిపై చిన్న చూపు చూడరాదని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ అన్నారు. శనివారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ విద్యార్థులతో మాట్లాడారు. వైకల్యంతో పుట్టిన వారిపై చిన్న చూపు చూడకుండా వారి కోసం 1992లో ప్రత్యేకంగా ఒక తీర్మానం ఐక్యరాజ్యసమితి ప్రవేశపెట్టిందని, వైకల్యం ఉన్న వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని, దివ్యాంగులు వెనుకబాటుకు గురికాకుండా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి సమాజంలో వారికంటూ ఒక సుస్థిరమైన స్థానం ఏర్పాటు చేసాలా కార్యక్రమలు రూపొందించాలని తెలిపారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వారి పరిస్థితులపై రాజకీయ, సామాజిక, ఆర్థిక సాంస్కృతిక అంశాల పరంగా అవగాహన పెంచడమే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ లక్ష్యమని తెలిపారు. మనం నివసిస్తున్న సమాజంలో అత్యంత అసమానతలు ఎదుర్కొంటున్న సమూహాల్లో అంగవైకల్యం ఉన్నవారు ప్రధానంగా ఉన్నారని,అలాంటి వారికి మేము ఉన్నామనే ధైర్యాన్ని సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఇవ్వాలని కోరారు. స్కూల్ నందు ఉన్న 30 మంది పిల్లలకు జడ్జి గిఫ్ట్‌లు, భోజనాలు ఏర్పాటు చేశారు. గిద్దలూరు న్యాయ వాదుల సంఘం సహకారంతో జడ్జి చేతుల మీదుగా వికలాంగుల స్కూల్‌కు టివిని బహుకరించారు. కోర్ట్ స్టాఫ్ తరుపున పిల్లలకు స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో బార్ కార్యదర్శి యస్.కె.ఉస్మాన్ షరీఫ్, న్యాయవాదులు ఎం.పిచ్చయ్య యాదవ్, డి.సిద్దయ్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్ట్ సిబ్బంది వరలక్ష్మి, కాశీ, ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి, టీచర్స్ పాల్గొన్నారు.

## పోలీసులు అదుపులో దొంగ నోట్ల ముఠా

**విశాలాంధ్ర-జెపంగులూరు :** దొంగ నోట్లు ముద్రించే ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్న వార్త, పంగులూరులో శనివారం కలకలం రేపింది. గ్రామంలో నోట్లు ముద్రించే మిషన్‌తో పాటు ముగ్గురు వ్యక్తులను శుక్రవారం రాత్రి విజయవాడకు చెందిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం గ్రామంలో కలకలం రేపింది. రేణింగవరం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, కృష్ణా జిల్లా గుడివాడలో దొంగ నోట్లు మారుస్తూ ఒక వ్యక్తి పోలీసులకు దొరికాడని ఆ వ్యక్తిని పట్టుకొని దొంగ నోట్ల ముఠా సభ్యుల వివరాలను తెలుసుకున్న పోలీసులు, ఆ వ్యక్తిని తీసుకొని శుక్రవారం రాత్రి పంగులూరు వచ్చారు. అతను చెప్పిన వివరాల ప్రకారం, పంగులూరు గ్రామంలో ఇద్దరిని, పక్కనే ఉన్న ఆరికట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు, పంగులూరులోని ఒక ఇంటిలో ఉంచిన దొంగ నోట్లు ముద్రించే యంత్రాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకొని పోయినట్లు తెలిసింది. అయితే బయట నుండి తీసుకువచ్చిన నోట్లు చలామణి చేస్తున్నారా? లేక ఇక్కడే ముద్రించాలని కొత్త మిషన్ తీసుకొచ్చారా?అన్న విషయంపై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల కాలంలో పంగులూరులో ఉన్న ఏటీఎంలలో కూడా దొంగ నోట్లు వస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. దీన్ని ఈ ప్రాంతంలో దొంగ నోట్లు చలామణి ఎక్కువగా జరుగుతున్నట్లు ప్రజలు భావిస్తున్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర-తర్లుపాడు :** మండల కేంద్రమైన తర్లుపాడు ఎస్సీ పాలెంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలోసెమీ క్రిస్టమస్ వేడుకలు పాస్టర్ ఎమ్మెస్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ పల్లెపోగు వరాలు, తాడివారిపల్లి ఎస్ఐ పి ముక్కంటి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు సంయుక్తంగా మాట్లాడుతూ మంచి మనసుతో ప్రజలను ప్రేమించిన వారినే ప్రభువు రక్షించగలరన్నారు. ప్రపంచవ్యాప్తంగా సర్వ మానవాళినిరక్షించుట కొరకు ఏసుక్రీస్తు పుట్టాడని అన్నారు. యువత దేశానికి ఎంతో అవసరం అన్నారు. యువత క్రమశిక్షణతో మంచి మనసుతో, తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ ఎంఎస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషి మారు రూపంలో ప్రతి ఒక్కరికి సహకారిగా ఉండాలని, ఒకరి పై ఒకరికి ప్రేమ, దయ, సానుభూతికలిగి ఉండాలని తెలిపారు. అనంతరంఎస్సై ముక్కంటికి, గ్రామ సర్పంచ్ పల్లెపు వరాలను సంఘ కాపరులు దుశ్శాలువులతో ఘనంగా సన్మానించారు. తర్లుపాడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల చనిపోయిన కుటుంబానికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురికిపూడి ఏసురత్నం,గుర్రం శేఖర్, ప్రెస్ క్లబ్ సభ్యులు,పలువురు తర్లపాడు ఎస్సీ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## కుక్క కాటుకు గురైన బిల్ రీడర్

**విశాలాంధ్ర-ముండ్లమూరు :** మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ బిల్ రీడరుగా పనిచేస్తున్న పసుపుల దత్తును పూరిమెట్ల గ్రామంలో కుక్క కాటుకు గురయ్యాడు. విద్యుత్ విధుల నిర్వహణలో భాగంగా శనివారం పూరిమెట్ల గ్రామములో విద్యుత్ బిల్లు రీడరుగా మీటర్లలో రీడింగ్ తీసి మరో ఇంటికి వెళుతుండగా వెనక నుండి వచ్చి పైకి దాడి చేసి కాలు పాదం వద్ద గాయం చేసింది. దీంతో అతనిని పూరి మెట్ల గ్రామ లైన్ మాన్‌గా పని చేస్తున్న పివి రామాంజనేయులు దత్తును తీసుకొని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి తీసుకువచ్చి వైద్యాధికారి బి మధు శంకర్ వద్ద ప్రాథమిక చికిత్స చేయించారు.

## 30 రోజుల్లోగా ట్రామాకేర్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలి

**కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

**విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ :** ఒంగోలు సర్వజన ఆసుపత్రిలో 30 రోజుల్లోగా పూర్తి స్థాయిలో ట్రామాకేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం శనివారం ఆయన అధ్యక్షతన కలెక్టరేట్ లో జరిగింది. రోడ్డు ప్రమాద బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించడానికి అందుబాటులో ఉన్న సేవలపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. గతంలో జి.జి. హెచ్.లోని ట్రామాకేర్ సెంటర్లో ఉన్న పరికరాలను ఆసుపత్రిలోని ఇతర విభాగాలకు తరలించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులకు వైద్య సేవలు అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని, యంత్రాలను ట్రామాకేర్ విభాగంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ట్రామాకేర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, దాని నెంబరును అన్ని 108 వాహనాలలో అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఐ-రాడ్ యాప్ ద్వారా పోలీసులు, వైద్య సిబ్బంది సమర్థంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు జరుగకుండా రోడ్లను విశాలంగా ఉంచాలని, ఈ క్రమంలో ఆక్రమణలను తక్షణమే తొలగించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డి.టి.సి. కృష?వేణి, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీరాణీ, జి.జి. హెచ్. సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, పోలీసు, ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

### సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలి

**విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ :** వ్యవసాయంలో మెళకువలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ సూచించారు. ఈ దిశగా గుంటూరులోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహనా కార్యక్రమానికి జిల్లా నుంచి రైతులతో వెళ్తున్న బస్సుకు శనివారం కలెక్టరేట్లో ఆయన జెండా ఊపి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన అవిష్కరణలు, ఉత్తమ విధానాలపై ఈ నెల 3, 4, 5 తేదీలలో గుంటూరులో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో ఈ అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా నుంచి ఈ మూడు రోజులలో 600 మంది రైతులను ఈ అవగాహనా సదస్సుకు పంపేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇలా వెళ్లి వచ్చిన వారు అక్కడ నేర్చుకున్న విషయాలను స్థానికంగా ఉన్న రైతులతోనూ పంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.